RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
జనవరి : 19 ఆదివారం సంపుటి : 29 సంచిక : 17



2లో

## పట్టణ బిజెపి అధ్యక్షుడిగా పాదర్తి ఆంజనేయులు ఏకగ్రీవ ఎన్నిక

# అట్టహాసంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

- వైద్యశాలలో పండ్లు పంపిణీ



అగ్ని న్యూస్,మార్కాపురం(జనవరి 18)

పట్టణంలో స్థానిక దోర్నాల బస్టాండ్ నందు శనివారం మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు సోదరుడు కందుల రామిరెడ్డి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం మార్కాపురం జిల్లా వైద్యశాల నందు రోగులకు పాలు, పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు. అనంతరం పేదలకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జ్ కందుల రామిరెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి 2లో

## తెలుగుజాతి ఉన్నతికి కృషిచేసిన
# ఏకైక నాయకుడు స్వర్గీయ ఎన్టీఆర్



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (జనవరి 18)

తెలుగు జాతి కోసం తెలుగు ప్రజల కోసం తెలుగు ప్రజల ఔన్నత్యం కోసం కృషిచేసిన ఏకైక నాయకుడు దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని డాక్టర్ మన్నే రవీంద్ర తెలిపారు. దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 29 వ వర్ధంతి సందర్భంగా ముందుగా ఆయన తన నివాస గృహంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పట్టణంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచం ఉన్నంతకాలం ఆయన నామధేయం చరిత్రలో 2లో

# ఎన్టీఆర్ ఆశయాలు నెరవేర్చడం చంద్రబాబు కే సాధ్యం

- ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (జనవరి 18): దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ చేపట్టిన ప్రతి కార్యక్రమం కొనసాగించడం ముఖ్యమంత్రి చంద్రబాబు కే సాధ్యమని ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెదేపా ఇంచార్జి గూడూరు ఎరిక్షన్ బాబు అన్నారు. దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 29 వ వర్ధంతి 2లో

# ఓవర్ లోడుతో ప్రయాణిస్తే కఠిన చర్యలు

టూ టౌన్ ఎస్ఐ రాజమోహన్ రావు



అగ్ని న్యూస్,మార్కాపురం (జనవరి 18): ఆటోలు, వాహనాల్లో ఓవర్ లోడుతో ప్రయాణికులను ఎక్కించుకుని ప్రయాణం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని టూ టౌన్ ఎస్సై డాక్టర్ రాజమోహన్ రావు హెచ్చరించారు. మార్కాపురం పట్టణంలో కంభం సెంటర్, దోర్నాల సెంటర్, 2లో

RK అగ్ని న్యూస్ The Power Of Truth
19 ఆదివారం , జనవరి 2025

## పట్టణ బిజెపి అధ్యక్షుడిగా పాదర్తి ఆంజనేయులు ఏకగ్రీవ ఎన్నిక

**మొదటి పేజి తరువాయి**

అగ్ని న్యూస్,మార్కాపురం (జనవరి 18): పట్టణంలోని స్థానిక దోర్నాల బస్టాండ్ సమీపంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో శనివారం ఉదయం మార్కాపురం మండల ఎన్నికల పరిశీలకులు బొచ్చు మల్లారెడ్డి ఆధ్వర్యంలో మార్కాపురం మండల బిజెపి పట్టణ అధ్యక్షుడిగా పాదర్తి ఆంజనేయులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పాదర్తి ఆంజనేయులు మాట్లాడుతూ మార్కాపురం పట్టణంలో భారతీయ జనతా పార్టీని బూత్ స్థాయిలో తీసుకెళ్లి బలోపేతం చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి పీవీ కృష్ణారావు, కిసాన్ మోర్చా అధ్యక్షుడు బొంతల కృష్ణ , జిల్లా కార్యదర్శి చిన్నయ్య, చక్రి తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

**మొదటి పేజి తరువాయి**

నందమూరి తారకరామారావు 29 వ వర్ధంతి సందర్భంగా మాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారని గుర్తు చేశారు. ఎన్టీఆర్ తోనే మన తెలుగువారిలో రాజకీయ చైతన్యం వచ్చిందని, ఎన్టీఆర్ ఎన్నో సాహసోపేతమైన పథకాలను అమలు చేశారని, చట్ట సభల్లో బడుగు బలహీన వర్గాలకు అవకాశం కల్పించారని సూచించారు. ప్రజల వద్దకు పాలన తీసుకురావడానికి ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారని, ఇప్పటికీ ఎన్టీఆర్ పథకాలను ప్రస్తుత ప్రభుత్వాలు కూడా అమలు చేస్తున్నాయన్నారు. ఎన్టీఆర్ అంటే తెలుగుజాతికి మార్గదర్శకమని చెప్పారు. ఎన్టీఆర్ అంటే నటనకు నిర్వచనం, నవరసాలకు అలంకారమని తెలిపారు. పేదలకు ఉపయోగపడే పథకాలు ఎన్టీఆర్ ప్రవేశపెట్టారని కష్టజీవుల కన్నీళ్లు, అన్నార్తుల ఆకలి నుంచి టిడిపి పుట్టిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వక్కలగడ్డ మల్లికార్జున, మాజీ ఏఎంసీ చైర్మన్ గుంటక సుబ్బారెడ్డి, నీటి సంఘం దగ్గుల శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు డాక్టర్ మౌలాలి, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సత్యనారాయణ ,మాల పాటి వెంకటరెడ్డి (మొద్దు), ఆలంపల్లి శ్రీనివాసులు,మయూరి కాసిం, పఠాన్ ఖాన్, గులాం , కనిగిరి బాల వెంకటరమణ, తడికమళ్ళ బాలుడు, బట్టగిరి శివారెడ్డి, షాకీర్, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుజాతి ఉన్నతికి కృషిచేసిన ఏకైక నాయకుడు స్వర్గీయ ఎన్టీఆర్

**మొదటి పేజి తరువాయి**

నిలుస్తుంది అన్నారు. ఇటువంటి నాయకుడు రాడు, రాబోడు అది మాత్రం వాస్తవం అన్నారు. ఆయన చేపట్టిన ప్రతి కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు బాధ్యతలను చేపడుతున్నారని ఆయన అన్నారు. గత ప్రభుత్వంలో చేపట్టిన ప్రతి కార్యక్రమం సంక్షేమ పథకాల సృష్టికర్తగా పేరుగాంచిన దివంగత ముఖ్యమంత్రి ఎన్ టి ఆర్ కు మాత్రమే దక్కుతుందన్నారు. ఆయన అమలు చేసిన ప్రతి కార్యక్రమం నేడు ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. తెలుగు జాతి ముద్దుబిడ్డ కార్యక్రమాలు తెలుగు రాష్ట్ర ప్రజలకు శ్రీరామరక్ష అన్నారు. రాజకీయాలకు తావు లేకుండా రామన్న రాజ్యం కేవలం మన ముఖ్యమంత్రి కి మాత్రమే సాధ్యమని ఆయన పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ఆయనతో పాటు స్థానిక నాయకులు మేకల బాదరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ ఆశయాలు నెరవేర్చడం చంద్రబాబు కే సాధ్యం

**మొదటి పేజి తరువాయి**

సందర్భంగా పట్టణంలోత్రిపురాంతకం రోడ్డులో గల ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాల సృష్టికర్త గా ఎన్టీఆర్ చరిత్రలో నిలిచారన్నారు.ఆయన చేపట్టిన ప్రతి కార్యక్రమాన్ని తూచా తప్పకుండా ముఖ్యమంత్రి అమలు చేస్తూ ప్రజల మన్ననలను పొందిఉన్నారన్నారు. రామన్న రాజ్యం చంద్రబాబు అన్న కే సాధ్యమని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. అనంతరం దివంగత ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా రక్తదాన శిబిరం ను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నాయకులు చిట్యాల వెంగళరెడ్డి, శనగ నారాయణరెడ్డి, మండల కన్వీనర్ చేకూరి సుబ్బారావు, నియోజకవర్గ నాయకులు కాకర్ల కోటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఓవర్ లోడుతో ప్రయాణిస్తే కఠిన చర్యలు

**మొదటి పేజి తరువాయి**

సెవెన్ హిల్స్ సర్కిల్ వద్ద ఆయన శనివారం వాహనాలు తనిఖీ చేశారు. ఆటోలు, వాహనాల్లో కూలీలను తరలిస్తుండగా డ్రైవర్లు కు కూలీలకు అవగాహన కల్పించారు. పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కిస్తే చర్యలు తీసుకుంటామని డ్రైవర్లనుహెచ్చరించారు. కూలీలు ఎక్కువమంది ఒకే ఆటోలో వెళ్లకూడదని, దూర ప్రాంతాలకు చిన్న చిన్న వాహనాలలో ప్రయాణాలు చే యడం సరైంది కాదన్నారు.చిన్నపిల్లలను ఆటోలలో ఎక్కించుకుని పనికి తీసుకెళితే కేసులు నమోదు చేస్తామని ఎస్సై తెలిపారు.

## మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా జవ్వాజి విజయ భాస్కరరావు



అగ్ని న్యూస్,తర్లుపాడు (జనవరి 18):

మండల కేంద్రం తర్లుపాడు గ్రామం లో శనివారం సాయంత్రం స్థానిక శ్రీ పట్టాభి రామస్వామి దేవాలయం వద్ద తర్లుపాడు మండల ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ ఎంపిక జరిగింది. ఈ ఎన్నికకు బొంతల సుధీర్, పేరం ప్రసాద్ ఎన్నికల అధికారులుగా, అధ్యక్షులుగా మాజీ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కశెట్టి వెంకట జగన్ బాబు వ్యవహరించారు. నూతన కమిటీ అధ్యక్షులుగా వేణుగోపాలస్వామి దేవస్థానం ధర్మకర్త జవ్వాజి విజయ భాస్కర రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా కసెట్టి రవికుమార్ ఎన్నిక కాబడ్డారు. ఆర్యవైశ్య అధ్యక్షులు గా ఎన్నికైన జవ్వాజి విజయ భాస్కర రావును ఆల్ ఇండియా ఆర్యవైశ్య సంఘం ఏపీ జాయింట్ సెక్రటరీ వాసవి సత్ర సభ్యులు పోలేపల్లి జనార్దన్, శాలువాతో పూల మాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యులు గాదంశెట్టి శేష గిరి రావు,దోగిపర్తి మల్లికార్జునరావు, జవ్వాజి వెంకటేశ్వర్లు ,వాగిచర్ల మోహన రావు, తుమ్మలపెంట సురేష్,సుబ్బారావు, చిన మనగొండ సుబ్రహ్మణ్యం, తర్లుపాడు మండల ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఎన్ టి ఆర్ వర్ధంతి సందర్భంగా మెగా రక్త దాన శిబిరం




అగ్నిన్యూస్,గిద్దలూరు( జనవరి18): స్వర్గీయ పద్మశ్రీ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా విట్టా సుబ్బా రత్నం కళ్యాణ మండపంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముత్తుముల అశోక్ రెడ్డి జనసేన పార్టీ ఇన్చార్జి బెల్లంకొండ సాయిబాబు భారతీయ జనతా పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## సబ్ జైలును తనిఖీ చేసిన ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ జడ్జి



అగ్ని న్యూస్,మార్కాపురం (జనవరి 18):హైకోర్టు డైరెక్షన్లో డిస్టిక్ లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో మార్కాపురం జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ జడ్జి జి.బాలాజీ శనివారం మార్కాపురం సబ్ జైలును తనిఖీ చేశారు. అనంతరం ముద్దాయిలతో, జైలు ప్రాంగణంలోని పలు సమస్యల గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. దీనితో పాటు ముద్దాయిలలో ఏమైనా కుల వివక్ష ఉందా అని ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో లాయరు పి.రామచంద్ర, పార లీగల్ వాలంటరీ షేక్ బాషా, జైలు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## రహదారి భద్రత నియమాలు పాటిస్తూ వాహనాలు నడపాలి





- ఆర్టీవో అమర్ నాయక్, యం వి ఐ మాధవరావు
- రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా కంటి వైద్య శిబిరం ఏర్పాటు

అగ్ని న్యూస్,మార్కాపురం(జనవరి 18): మార్కాపురం ఆర్టీవో కార్యాలయం నందు రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా ఆటో, లారీ , లైసెన్సులకు వచ్చిన వారందరికీ కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించి ఆరోగ్య పరీక్షలు చేయించారు. ఈ సందర్భంగా ఆర్టీవో బి .అమర్ నాయక్ , వాహన తనిఖీ అధికారి మాధవరావు మాట్లాడుతూ వాహనాలు డ్రైవర్లు అందరూ ఆరోగ్యపరంగా జాగ్రత్తలు తీసుకోవాలని రహదారి భద్రత నియమాలు పాటిస్తూ వాహనాలు నడపాలని వాహన యజమానులకు, డ్రైవర్ల అందరికీ జాగ్రత్తలు తెలియజేశారు. రహదారి భద్రత మాసోత్సవము జనవరి నెల 16వ తేదీ నుండి ఫిబ్రవరి నెల 15వ తేదీ వరకు జరుగుతున్నదని,ఉన్నతాధికారుల ఆదేశానుసారం శనివారం వాహనం చోదకులు ఓనర్లకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని ఈ సందర్భంగా ఈ క్యాంపు నందు వందమంది వరకు డ్రైవర్లు ఓనర్లు పాల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సాయి చరణ్ తేజ్ మాట్లాడుతూ వాహనాలు నడుపు వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. అంజి ,సురభి మహేష్ కుమార్ లు ల్యాబ్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం మన బాధ్యత

### - డి ఎల్ పి ఓ వై. భాగ్యవతి



అగ్ని న్యూస్,మార్కాపురం (జనవరి 18): మండలంలోని దరిమడుగు గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ అనే కార్యక్రమం శనివారం అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎల్పిఓ భాగ్యవతి మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 29 వ వర్ధంతి పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని, శనివారం కడప జిల్లా మైదుకూరులో సీఎం చంద్రబాబు లాంఛనంగా ప్రారంభించారని ఇకపై ప్రతినెల మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ బట్టగిరి గౌతమి గోపాల్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మన గ్రామం, మన పరిసరాలని పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ప్రధాన వీధులలో ర్యాలీగా వెళ్లి గ్రామంలో పోలేరమ్మ గుడి వద్ద పారిశుద్ధ్య కార్మికులు, గ్రామ ప్రజలతో కలిసి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, ఏపిఎం పిచ్చయ్య, పంచాయతీ కార్యదర్శులు సుధారాణి, విజయలక్ష్మి, వీఆర్వో పోతులూరి రెడ్డి , అంగన్వాడి టీచర్స్, ఆయాలు, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## హిందూ సనాతన ధర్మం లోనే షిరిడి సాయి నియమాలు

### - షిరిడి సాయి ధర్మ పరిరక్షణ సేవ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు గాజుల శ్రీనివాస్



అగ్ని న్యూస్,మార్కాపురం (జనవరి 18): షిరిడి సాయిబాబా నియమ నిబంధనలన్నీ, హిందూ సనాతన ధర్మంలోనే కొనసాగుతున్నాయని షిరిడి సాయిబాబా ధర్మ పరిరక్షణ సేవ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు గాజుల శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని నెహ్రూ బజార్ లో ఉన్న షిరిడి సాయి ఫంక్షన్ హాల్ నందు షిరిడి సాయి ధర్మ పరిరక్షణ సేవా సొసైటీ రాష్ట్ర కార్యదర్శి గోపాలుని హరిహరరావు అధ్యక్షతన శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్ మాట్లాడుతూ షిరిడి సాయిబాబా ఆలయాలు దేశవ్యాప్తంగా ఎన్నో ఉన్నాయని, అటువంటి ఆలయాలలో సాయి సేవకులు సనాతన ధర్మంలోనే కార్యకలాపాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఇటీవల కాలంలో సాయిబాబా పై అనేక ఆరోపణలు చేయడం సమంజసం కాదని, ఆయన ఒక ముస్లిం అంటూ హేళన చేస్తూ షిరిడి సాయిబాబా సేవకుల మనోభావాలను దెబ్బతీసే విధంగా కుట్రలు పన్నుతున్నారనే నేపథ్యంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర కార్యదర్శి గోపాలుని హరిహర రావు మాట్లాడుతూ షిరిడి సాయిబాబా సనాతన ధర్మానికి వ్యతిరేకం కాదని ప్రతి హిందువు గుర్తించాలని అన్నారు. బాబా ప్రతి పూజా కార్యక్రమం హిందూ సంప్రదాయంగానే జరుగుతుందని తెలిపారు. సాయిబాబా భక్తుల మనోభావాలు దెబ్బ తినకుండా ఉండేందుకు ప్రతి జిల్లాలో విలేకరుల సమావేశాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ షిరిడి సాయి ధర్మ పరిరక్షణ సేవా సొసైటీ రాష్ట్ర కోశాధికారి రజిని కుమార్, స్థానిక సాయిబాబా మందిరం అధ్యక్షులు పేరం సత్యనారాయణ, కోశాధికారి నాగరాజు, ఓరుగంటి మల్లి, వెలుదండ సాయి సుబ్బారావు, కృష్ణ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

RK అగ్ని న్యూస్ The Power Of Truth
19 ఆదివారం , జనవరి 2025

## ఎన్టీఆర్ కు నివాళులు అర్పించిన మండల టిడిపి నాయకులు



అగ్నిన్యూస్,తర్లుపాడు(జనవరి18): మండల కేంద్రం అయిన తర్లుపాడు బస్టాండ్ సెంటర్ లో తెలుగు వారి కీర్తిని పెంచిన మహనీయుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా అయన చిత్ర పటానికి పూల మాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం తర్లుపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పాలు పండ్లు పంపిణీ చేశారు.అనంతరం టిడిపి నాయకులు మాట్లాడుతూ తెలుగువారి గుండెల్లో చెరగని జ్ఞాపకం నిలువెత్తు స్ఫురద్రూపం ఎన్టీఆర్ అని క్రమశిక్షణకు పర్యాయపదం అని రాముడు, కృష్ణుడు, పౌరానిక పాత్రలలో నటించి చిరస్మరణీయుడు అని యుగపురుషుడు అని అన్నారు.తొలి కాంగ్రెసేతర ముఖ్యమంత్రి తెలుగు ప్రవుద్దులు విగ్రహాలను ట్యాంక్ బండ్ వద్ద ఏర్పాటు చేసిన మహనీయుడు అని ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అందించిన ప్రజానాయకుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఉడుముల చిన్నపరెడ్డి, మాజీ జడ్పిటిసి రావి బాషాపతి రెడ్డి,మాజీ ఎంపీపీ ఏసుదాసు,మండల సీనియర్ నాయకులు కంచర్ల కాశయ్య, ఈర్ల వెంకటయ్య,పి.గోపినాథ్ స్కూల్ ఛైర్మెన్ వెన్నా రాజారామ్ రెడ్డి, యూత్ అధ్యక్షులు మేకల వెంకట్ టిడిపి నాయకులు కాలంగి శ్రీనివాసులు, గ్రామకమిటీ అధ్యక్షులు గౌతుకట్ల సుబ్బయ్య, బీసీ సెల్ అధ్యక్షులు నరసింహ, మాజీ సర్పంచ్ నంబూల లక్ష్మయ్య, భూత్ కమిటీ అధ్యక్షులు షేక్ ఖాసిం వలి, కార్యదర్శి ఈర్ల పెద్ద కాశయ్య, టిడిపి నాయకులు బొంబాయి వలి,వనపర్తి నాగేంద్ర, గోసు వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



- తర్లుపాడులో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్

అగ్నిన్యూస్,తర్లుపాడు(జనవరి18): మండల కేంద్రం అయిన తర్లుపాడు గ్రామం లో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం లో భాగంగా తర్లుపాడు గ్రామ పంచాయతీ పరిధిలో శనివారం ఎంపీడీఓ చక్రపాణి ప్రసాద్, ఈపిఓ ఆర్డీ టి సుకుమార్, సర్పంచ్ వరాలు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలతో పాటు ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించి స్వచ్ఛదివస్ ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్బంగా ఇంటి ఆవరణలో గ్రామంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని పారిశుద్యం తొలగించుకోవాలని చెత్తను డంపింగ్ యార్డ్ లకు తోలే చెత్త వాహనం లో వేయాలని సూచించారు.ఈ కార్యక్రమం లో ఏఓ బుర్రి చంద్రశేఖర్ పంచాయతీ కార్యదర్శి సుధాకర్, వెల్ఫేర్ సుధీర్, డిజిటల్ అసిస్టెంట్ రమణారెడ్డి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు

## బీసీల సమస్యల పరిష్కారానికి కులగణనే కీలకం

### బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు



అగ్నిన్యూస్,మార్కాపురం(జనవరి18):స్థానిక సంస్థలు, చట్టసభలలో బీసీలకు సరైన రిజర్వేషన్ల కేటాయింపులు జరపాలన్నా,వారి అన్ని సమస్యలు పరిష్కరింప బడాలన్నా, కులగణనే కీలకమంటూ ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు తెలిపారు. శనివారం స్థానిక ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో కూటమి ప్రభుత్వ ఎన్నికల వాగ్దానం మేరకు, ప్రత్యేక రక్షణ చట్టం ఏర్పాటు చేయాలన్నా,జాతీయ స్థాయిలో రోహిణి కమిషన్ సిఫారసుల మేరకు ఓబీసీల వర్గీకరణ జరపాలన్నా కుల గణన చేయాల్సిందేనన్నారు. కేంద్రంలో ప్రత్యేకంగా ఓబీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసి, ఓబిసి సబ్ ప్లాన్ మేరకు, బడ్జెట్లో నిధులు కేటాయించి, ప్రత్యేక పథకాలు, రాయితీల ద్వారా ఓబిసి సమాజం ఆర్థిక అభివృద్ధి చెందించాలన్నా, త్వరలో కేంద్రం జరుపబోయే జనగణలలో సమగ్ర కులగణన చేయుట ఒక్కటే పరిష్కారమని కేసన అన్నారు. గతంలో మోడీతో పాటు అమిత్ షా, రాజ్ నాథ్ సింగ్ లు ఈసారి జరిపే జన గణనతో పాటు,ప్రత్యేక ఫార్మేట్ తో కులం కాలం పెట్టి దేశంలోని ప్రతి ఒక్కరిని కులంతో సహా లెక్కిస్తామని, వాగ్దానం చేసి ఇప్పుడు తాత్సారం చేయడం తగదన్నారు. అన్ని విధాల వెనుకబడి ఉన్న ఓబీసీలను అన్ని రంగాలలో,అన్ని విధాల అభివృద్ధి చెందించాలన్నా, ముఖ్యంగా మహిళా రిజర్వేషన్ చట్టంలో బీసీ మహిళకు సబ్ కోటా నిస్తూ సవరణ చేయాలన్నా కులగణన అవసరమన్నారు. ఓబీసీ ప్రజలందరికీ అన్ని కనీస అవసరాలు,మౌలిక సదుపాయాల కల్పనకు గాని, వ్యవసాయం,వర్తక- వాణిజ్య-పారిశ్రామిక రంగాలలో తగు ప్రాతినిధ్యం అందేలా విధాన రూపకల్పనలు చేయాలన్నా, ఈసారి జరిపే జనగణనతో పాటే సమగ్ర కుల గణన జరపటం ఒక్కటే మార్గం అంటూ శంకరరావు నొక్కి వక్కాణించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం యువజన అధ్యక్షులు కుమ్మర క్రాంతి కుమార్, మార్కాపురం గౌడ సంఘ అధ్యక్షులు గజ్జ రమణ గౌడ్, మార్కాపురం గౌడ భవన్ ఛైర్మన్ ఇల్లూరి రంగస్వామి, బత్తిన శ్రీనివాసరావు, రంగనాయకులు, రంగారావు, కంచర్ల వెంకటేశ్వర్లు, గాలం కాశయ్య తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా నవోదయ ప్రవేశ పరీక్ష



అగ్నిన్యూస్,తర్లుపాడు(జనవరి18): జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2025-2026 విద్యా సంవత్సరంలో జవహర్ నవోదయ విద్యాలయాల్లో ఆరో తరగతి ప్రవేశం కొరకు శనివారం నిర్వహించిన ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది.ఈ ప్రవేశ పరీక్షను మండల విద్యాధికారి డి. సుజాత తనిఖీ చేశారు.పరీక్ష కేంద్రం వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా మండల ఎస్సై బి. బ్రహ్మనాయుడు ఆధ్వర్యంలో ప్రతిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం సుధాకర్ మాట్లాడుతూ ఈ నవోదయ ప్రవేశ పరీక్ష కోసం ఈ ఎగ్జామ్స్ సెంటర్ నందు 346 మంది విద్యార్థిని విద్యార్థులకు కేటాయించడం జరిగిందని, అందులో 169 మంది హాజరయ్యారని,177 మంది గైహాజరయ్యారని, విద్యార్థిని విద్యార్థులకు కావలసిన అన్ని మౌలిక వసతులు కల్పించామని తెలిపారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో:
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# పొదిలి లో ఘనంగా యన్.టి.ఆర్ 29 వ వర్ధంతి









అగ్నిన్యూస్,పొదిలి(జనవరి18): శనివారం ఉదయం పొదిలి పట్టణ, మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సూచనల మేరకు టిడిపి నాయకులు పెద్ద బస్టాండ్ సెంటర్లో ఎన్.టి.ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి 29 వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రసంగిస్తూ... ఆంధ్రుల ఆరాధ్య దైవం, నవ సమాజ నిర్మాత, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఆంధ్రుల ఆత్మగౌరవ నినాదంతో టీడీపీ స్థాపించి కేవలం 9 నెలలోనే అత్యధిక మెజార్టీతో అఖండ విజయం సాధించి, అధికారం చేపట్టి కిలో రెండు రూపాయలకు బియ్యం, జనతా వస్త్రాలు, వృద్ధాప్యపు పెన్షన్లు, లాంటి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి సమాజమే దేవాలయం - ప్రజలే దేవుళ్ళు గా భావించి సుభిక్ష పరిపాలనతో ప్రజల హృదయాలను చూరగొన్న మహానాయకుడు నందమూరి తారక రామారావు అని కొనియాడారు. మహిళలకు ఆస్తిలో సమాన హక్కు,పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం తెలుగు గంగ, అధికార వికేంద్రీకరణకు మాండలిక వ్యవస్థ లాంటి బృహత్తర సంస్కరణలు చేపట్టి కారణజన్ముడుగా చరిత్రలో నిలిచిపోయారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులు గునుపూడి భాస్కర్,పొదిలి మాజీ సర్పంచ్ కాటూరి నారాయణరావు, డాక్టర్ స్వర్ణ గీత,పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ముల్లా ఖుద్దూస్ యర్రం రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, డాక్టర్ ఇమాంసా, డాక్టర్ బెల్లంకొండ శ్రీనివాసరావు,(బిట్స్ కరస్పాండెంట్ ) ఎస్ యం భాష,మాజీ ఉప సర్పంచి జిలాని భాష, పోవూరి నరేష్ తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కాటూరి శ్రీనివాసులు, గౌస్, రసూల్,రఫి, షాజహాన్, షాహనాజ్, ఠాగూర్,రోళ్ళ శ్రీనివాసులు,కల్లూరి రవికుమార్ రెడ్డి, రబ్బానీ, మౌలాలి, ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు. తదనంతరం పొదిలి ప్రభుత్వ కమ్యూనిటీ వైద్యశాలలో రోగులకు పాలు,పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు.

# రైతులను దగా చేసిన ఎరువుల దుకాణ యాజమానులు



## - అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని రైతుల ఆవేదన

అగ్నిన్యూస్,గిద్దలూరు(జనవరి18): మండలంలోని వెంగళ్లరెడ్డిపల్లె గ్రామంలోని ఎరువుల మందుల దుకాణ యజమాని రైతులు పురుగు మందులు కొనుగోలు చేసినా బిల్లు అందజేయడం లేదు. సదరు వ్యాపారి రైతులకు నకిలీ పురుగు వ ంందులు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. గత నెలలో రైతులకు శనగ పంటలో కలుపు నివారణకు దుకాణం వద్దకు వెళ్లిన రైతులకు బిల్లులు ఇవ్వకుండా పురుగు మందులు అందజేశారు. ఆ మందులు పిచికారి చేసిన రైతుల పొలాల్లోని శనగ పంట పూర్తిగా ఎర్రబారి పోయింది. వ్యవసాయ అధికారులకు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదని రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఎర్రగొండపాలెంలో కలవని తెలుగు తమ్ముళ్ళు







అగ్నిన్యూస్,యర్రగొండపాలెం,(జనవరి 18): తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు,మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి కార్యక్రమాన్ని పార్టీ లోని రెండు వర్గాలు విడివిడిగా నిర్వహించుకున్నారు. ఇంచార్జ్ ఎరిక్షన్ బాబు తన వర్గం వారితో వచ్చి ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. సీనియర్ నేత మన్నే రవీంద్ర కూడా తన వర్గం వారితో కలిసి వచ్చి ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. ఎవరికి వారే యమునా తీరే అన్న చందనంగా మహానుభావుడు అన్న స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి ని రెండు వర్గాలు నిర్వహించుకోవడం పట్ల తటస్థంగా ఉంటున్న పార్టీ అభిమానులు నొచ్చుకున్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి



అగ్నిన్యూస్,పెద్దారవీడు(జనవరి18): మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, తెలుగు జాతికి ఆరాధ్యుడు, బడుగు, బలహీన వర్గాల ఆశా జ్యోతి, సినీ, రాజకీయ రంగాలలో అద్వితీయ చరిత్రను సొంతం చేసుకున్న చరితార్ధుడు, అనేక చారిత్రక, పౌరాణిక, సాంఘిక చిత్రాలలో నటించిన యుగ పురుషుడు, విశ్వ విఖ్యాత నట సార్వభౌముడు అన్న స్వర్గీయ నందమూరి. తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా పెద్దారవీడు గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గొట్టం. రామనారాయణ రెడ్డీ నాయకత్వములో ఆ మహా పురుషుడికి కోటికి పై చిలుకు సభ్యత్వాల నమోదుతో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో గ్రామము లోని టీడీపీ నాయకులు గొట్టం. రామాంజనేయ రెడ్డి,గొట్టం రవికుమారరెడ్డి, బొచ్చు వెంకటేశ్వర్ రెడ్డి .పొందుగుల. వెంకటేశ్వరరెడ్డి కోలగట్ల. శివారెడ్డి, గాజులపల్లి. శీను, కొలిపర. సాయి, కొలిపెర మల్లికార్జున వేశాపోగు. అదాము. వేశాపోగు. పెద్దన్న. బత్తుల. ఎల్లయ్య. మూడమంచు పెద్ద వెంకటేశ్వర్లు చల్లా. ఆది.బి. శివ, వాయిరి. రామకృష్ణ, పెద్ద వెంకటేశ్వర్లు, సాల్మన్ రాజు, రామయ్య, జయరావు. గాలేయ్య. ప్రకాశం. మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్ఎంపీ బాలరాజుకు అరుదైన గౌరవం



### - సేవకు ప్రతిఫలంగా ఎన్టీఆర్ జాతీయ నంది అవార్డు

అగ్నిన్యూస్, పెద్దారవీడు(జనవరి 18):మండల ఆర్ఎంపీ వైద్యులు బాలరాజు అంటే మండలంలో తెలియని వారు అంటూ లేరు అనడంలో అతిశయోక్తి కాదు.. గత 30 సంవత్సరాల నుండి ఆర్ఎంపీ వైద్యుడుగా పెద్దారవీడు, దోర్నాల మండలలో సేవలు చేస్తూ అందరి మనల్ని పొందారు. అంతేకాకుండా ప్రజలకు తన వంతు సహాయంగా ఐదు సంవత్సరాల నుండి “అభిలాష హెల్పింగ్ హ్యాండ్ ఆర్గనైజేషన్ “ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా దోర్నాల మండలం జమ్మి దోర్నాల గ్రామానికి చెందిన ఆర్ఎంపి వైద్యులు పడిదపు.బాలరాజు కి సమాజ సేవ ను గుర్తించి ఎన్టీఆర్ జాతీయ నంది అవార్డును ఈ నెల 20-1-2025న రవీంద్ర భారతి, హైదరాబాదు నందు ప్రదానం చేయనున్నట్లు ఆ సంస్థ అధినేత్రి డాక్టర్ ఎస్ సరోజనమ్మ ఒక ప్రకటనలో తెలిపారు.

## హెల్మెట్ ధరించండి - ప్రాణాలను కాపాడుకోండి

### - ఎస్పై పి చౌడయ్య



అగ్నిన్యూస్,ఎర్రగొండపాలెం (జనవరి18):

రోడ్లపై ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే ప్రతి ఒక్కరు హెల్మెట్లను ధరించాలని వారి ప్రాణాలను కాపాడుకోవాలని ఎస్ఐ పి చౌడయ్య సూచించారు.పట్టణంలోని 565 జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనదారులకు ఆయన రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెల్మెట్ లేని కారణంగా నిత్యం పదుల సంఖ్యలో మృతి చెందుతున్నారని దానికి ఏకైక కారణం హెల్మెట్ లేకపోవడమే అన్నారు. హెల్మెట్ అనేది మీ ప్రాణాలతో పాటు మీ కుటుంబాలను సైతం రక్షించేదని వాహనాలపై ప్రయాణించే ప్రతి ఒక్కరు హెల్మెట్ ను తన కుటుంబ సభ్యులు వలే భావించాలని ఆయన కోరారు. అలాగే సరైన పత్రాలు లేకుండా వాహనాలపై ప్రయాణించవద్దని ఆయన సూచించారు. ముఖ్యంగా తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని ఆయన హెచ్చరించారు. మైనర్లకు ఎవరైనా తల్లిదండ్రుల వాహనాలను అప్పగిస్తే చట్టరీత్య తల్లిదండ్రులు ఇబ్బందులు పడవలసి వస్తుందని ఆయన అన్నారు. అనంతరం ఆయన వాహనదారులకు సూచనలు అందించారు. ఈ సందర్భంగా పత్రాలు లేని వాహనాలకు జరిమానా విధించారు. కార్యక్రమంలో ఆయనతోపాటు స్థానిక సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా ఎన్టీఆర్ 29 వ వర్ధంతి కార్యక్రమం



అగ్నిన్యూస్,పెద్దదోర్నాల(జనవరి 18):

మండల కేంద్రమైన పెద్ద దోర్నాల లో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో శ్రీశైలం రోడ్డు నందు గల ఎన్టీఆర్ విగ్రహం ముందు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల టిడి పిఅధ్యక్షుడు ఏరువ మల్లికార్జున రెడ్డి ఆధ్వర్యంలో జరగ్గా ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల నుండి నాయకులు పాల్గొని చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. సీనియర్ నాయకుడు షేక్ మాబు, బట్టు సుధాకర్ రెడ్డి, దొడ్డ శేషాద్రి, వల్లభనేని కాశయ్య,కొప్పుల సుబ్బారెడ్డి, చంటి, గుండారెడ్డి, వెంగల్ రెడ్డి, కడిమెట్ల శ్రీనివాస యాదవ్, షేక్ మౌలాలి, గంటల వలి, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అంబటి వీరారెడ్డి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి:దోర్నాల లోని ఇండియన్ పెట్రోల్ పంపు ఆవరణలో సీనియర్ తెలుగు దేశం పార్టీ నాయకుడు మాజీత్రిసభ్య కమిటీ సభ్యుడు అంబటి వీరారెడ్డి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ 29వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ త్రిసభ్య కమిటీ సభ్యుడు డాక్టర్ మన్నే రవీంద్రహాజరై ఎన్టీఆర్ చిత్రపటానికిఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జడి లక్ష్మయ్య, రావికింది నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా రక్తదానం చేసిన ఆనెకాళ్ళ



అగ్నిన్యూస్,పెద్దారవీడు(జనవరి18):

స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా ఎర్ర గొండపాలెం లోని టిడిపి కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబుఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో యువ నాయకులు ఆనెకాళ్ళ శ్రీనివాస్ రెడ్డి పాల్గొని రక్తదానం చేశారు. రక్తదానం చేసిన శివాపురం గ్రామ తెలుగుదేశంపార్టీ యువ నాయకులు ఆనెకాళ్ళ శ్రీనివాసరెడ్డి ని ఇన్చార్జి ఎరిక్షన్ బాబు, మండల పార్టీ అధ్యక్షులు మెట్టు శ్రీనివాస రెడ్డి, మండల నాయకులు, గొట్టం శ్రీనివాస రెడ్డి,గుమ్మా గంగరాజు, జడ్డా రవి, తదితరులు అభినందించారు.





# హెూం మంత్రి అమిత్ షా ను విమర్శించే స్థాయి మీది కాదు

## - షర్మిల పై బీజేపీ నేత మండిపాటు

అగ్ని న్యూస్,గిద్దలూరు(జనవరి 18):

కేంద్ర హెూం మంత్రి అమిత షా ను, కాంగ్రెస్ పార్టీ ఎపి అధ్యక్షులు షర్మిల విమర్శించడం కరెక్ట్ కాదు, ఈ రాష్ట్రానికి కాంగ్రెస్ చేసింది ఏమీ లేదు,బీజేపీ నాయకులను విమర్శించే అర్హత మీకు లేదు,మీ జాతీయ నాయకత్వానికి లేదు,స్థాయి నీ మరచి విమర్శించడం మానుకోవాలని షర్మిలను కోరుతున్నట్లు గిద్దలూరు భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు అపి సెట్టి ఉదయ్ శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ రాష్ట్రానికి రెండు లక్షల కోట్ల అభివృద్ధి నిధులను మంజూరు చేసిన ఘనత భారతీయ జనతా పార్టీ దేనని, విశాఖ ఉక్కు అభివృద్ధికి 1,140 కోట్లు కేటాయించి ఈ రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని భారతీయ జనతా పార్టీ నిరూపించిందన్నారు. కర్ణాటక లో మీ సూపర్ సిక్సస్ ఫెయిల్యూర్, తెలంగాణ కూడా సూపర్ సిక్స్ అమలు చేయలేక పోయారని, మీరు ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధి ఎన్డీఏ కూటమిని చూసి ఓర్వలేక విమర్శిస్తున్నారని, విమర్శలు మాని భేషరతుగా మీ వ్యాఖ్యలను విరమించుకోవాలని అన్నారు. అభివృద్ధిని అడ్డుకుంటే ఆంధ్ర ప్రదేశ్ ప్రజలు మీ పార్టీ నాయకులను మిమ్మల్ని తరిమికొట్టే రోజులు వస్తాయని గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షులు గా డిమాండ్ చేస్తున్నట్లు ఆపిసెట్టి ఉదయ్ శంకర్ తెలిపారు.

# పెద్దారవీడు లో ఘనంగా స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్

## - సిబ్బందికి పలు సూచనలు చేసిన ఎంపీడీవో జాన్ సుందరం




అగ్నిన్యూస్,పెద్దారవీడు(జనవరి 18):

మండలంలోని పెద్దారవీడు ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో జాన్ సుందరం ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా పంచాయతీ కార్యదర్శి, కార్యాలయ సిబ్బంది, క్లాప్ మిత్రాలతో ప్రమాణం చేయించిన అనంతరం గ్రామంలోని ఆర్టీసీ బస్టాండ్ సెంటర్లో, పలు వీధులు సిబ్బందితో కలిసి శుభ్రపరిచి బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు, సిబ్బంది భాగస్వామ్యంతోనే స్వచ్ఛఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమం విజయవంతం అవుతుందని జాన్ సుందరం పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ప్రతి నెలలో మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నామన్నారు. కార్యక్రమానికి సంబంధించి విధివిధానాలను, మార్గదర్శకాలను విడుదల చేశామని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో సామాజిక భాగస్వామ్యాన్ని పెంపొందించాలని సూచించారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, పురపాలకశాఖలు ఈ కార్యక్రమంలో కీలక భూమిక పోషించాలని సూచించారు. చెత్త కుప్పల తొలగింపు, తాగునీటి వసతులు, క్లోరినేషన్, మురుగు కాలువలు శుభ్రం చేయడం, సామాజిక మరుగుదొడ్లను గుర్తించడం, ఉపయోగంలోకి తీసుకురావడం,దోమల నివారణకు చర్యలు చేపట్టడం,ఎన్ఆర్ఆజీఎస్ లో చెరువులను అభివృద్ధి చేయడం,ఇంకుడుగుంతలు ఏర్పాటు తదితర పనులు చేయాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి కే జి ఎస్ .రాజు , పంచాయతీ కార్యదర్శులు, క్లాప్ మిత్ర లు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే అవార్డు కి ఎంపికైన తిరుమల దేవి

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (జనవరి 18):

సావిత్రిబాయి పూలే జాతీయ అవార్డుకు స్థానిక కస్తూరిబా విద్యాలయం ప్రిన్సిపల్ తిరుమల దేవి ఎంపికయ్యారు. గుంటూరుకు చెందిన నిర్వాహకులు సౌతరన్ డిబేట్ లెక్చరర్స్ టీచర్స్ ఆర్గనైజేషన్ నిర్వాహకులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నేడు గుంటూరులో జరిగే కార్యక్రమంలో విద్యార్థుల పట్ల క్రమశిక్షణతో విద్యాబుద్ధులు నేర్పడంలో ప్రతిభ కనబరిచిన ఆమెకు ప్రతిభా అవార్డు అందజేయడం ఉన్నట్లు వారు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రతిభ అవార్డు కి ఎంపికైన ప్రిన్సిపాల్ తిరుమలగిరి ని, సిబ్బంది అభినందించారు.







ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)